కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి

సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్

ఉప్పల్, ఆగస్టు 17 : కాలనీల సమగ్రాభివృద్ధికి తనవంతు కృషిచేస్తున్నామని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. చిలుకానగర్ డివిజన్‌లో న్యూరామ్‌నగర్‌కాలనీ, కుమ్మరికుంటలో శనివారం కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి పర్యటించి, కాలనీవాసుల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. కాలనీలో నూతన పైపులైన్ పనులు, సీవరేజీ సమస్యలు, రోడ్లు ప్రతిపాదనల కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో డీఈ నిఖిల్‌రెడ్డి, ఏఈ రాజ్‌కుమార్, శానిటేషన్ డీఈ చందన, సూపర్‌వైజర్ రాజేశ్వర్‌రెడ్డి, వాటర్‌వర్క్స్ ఏజీఎం రవీందర్‌రెడ్డి, శేకర్, ఉపేందర్, కాలనీవాసులు బలరాం, నవీన్, సిద్ధయ్య, హనీఫ్, ప్రభాకర్, జ్ఞానేశ్వర్, నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్‌రెడ్డి, మహమూద్, బంటి, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగాలి

డ్వాక్రా మహిళలకు పాడి గేదెలు, పెరటి కోళ్ల పెంపకంపై అవగాహన కల్పిస్తున్న డీఆర్‌డీపీ డీపీఎం లత, పశువైద్యులు వాసు

శామీర్‌పేట, ఆగస్టు 17: మహిళా సాధికారతే లక్ష్యంగా మహిళలు అన్ని రంగాల్లో వృద్ధి సాధించాలని డీఆర్‌డీపీ డీపీఎం లత, పశువైద్యులు వాసు కోరారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మూడుచింతలపల్లి మండల సమాఖ్య కార్యాలయంలో శనివారం పాడి గేదెలు, పెరటి కోళ్ల పెంపకంపై మహిళలు(డ్వాక్రా సంఘాల్లోని లబ్ధిదారులకు) అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ముందుకు వచ్చి ఆర్థికంగా పురోగతి సాధించి కుటుంబానికి ఆసరగా నిలువాలనే ఆలోచనతో మహిళా శక్తి ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా శక్తి ద్వారా పాడి గేదలు, పెరటి కోళ్ళ పెంపకం లబ్ధిదారులకు అవగాహన కల్పించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మున్నుస్వామి, సీసీలు, మహిళా పాల్గొన్నారు.

టీబీపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలి

శామీర్‌పేట ఆరోగ్య కేంద్రంలోని టీబీ సెంటర్‌ను సందర్శించిన ప్రాజెక్ట్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం, ప్రోగ్రామ్ ఇన్‌చార్జి డాక్టర్ శ్రీదేవి

శామీర్‌పేట, ఆగస్టు 17: టీబీవ్యాధిగ్రస్తులు ప్రభుత్వం వైద్యారోగ్యశాఖ ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకుని సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని టీబీ ప్రాజెక్ట్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం సూచించారు. శామీర్‌పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని టీబీ సెంటర్‌ను శనివారం ఆయనఆకస్మికంగా సందర్శించి రికార్డులు పరిశీలించారు. సెంటర్ ద్వారా వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న సేవలు, మందులు, రోగులకు అందస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. చికిత్స మధ్యలో మందులు మానేసిన వారి వివరాలపై సిబ్బందితో చర్చించారు. టీబీపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి ఆరోగ్య సూత్రలు, మందులు పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీబీ ప్రోగ్రామ్ ఇన్‌చార్జి శ్రీదేవి, వైద్యులు రవీంద్ర, స్వేత, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి కల్యాణోత్సవం

శ్రీవారి కల్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

నేరేడ్‌మెట్, ఆగస్టు 17: ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి కల్యాణం వైభవంగా జరిగింది. ఉదయం సుప్రభాత సేవ, విన్నపాలు, నిత్యహోమం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీనివాస కల్యాణోత్సం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కార్పొరేటర్ శ్రవణ్, రాజ్యలక్ష్మి తదితరులు హాజరై కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ముడుంబై వెంకట రమణాచార్యులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

వైద్యులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి

కాప్రా: డివిజన్‌లో జూడాల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొని వారికి మద్దతు తెలుపుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- వైద్యురాలిపై లైంగిక దాడికి వెల్లువెత్తిన నిరసన
- చట్టం చేసి భద్రత కల్పించాలని డిమాండ్
- పాల్గొన్న ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు,సిబ్బంది

శామీర్‌పేట: అలియాబాద్ పల్లె దవాఖాన ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న వైద్యులు, సిబ్బంది

మల్కాజిగిరి చౌరస్తాలో వైద్యురాలిపై జరిగిన హత్యాచారానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

మల్కాజిగిరి, ఆగస్టు 17: వైద్యులకు కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని మల్కాజిగిరి, సికింద్రాబాద్ డెంటల్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ సుభాష్ గట్టు అన్నారు. శనివారం మల్కాజిగిరి చౌరస్తాలో కోల్‌కతాలోని మెడికల్ కాలేజీలో వైద్యురాలిపై జరిగిన లైంగికదాడి,ఆపై హత్యకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుభాష్ గట్టు మాట్లాడుతూ లైంగికదాడి చేసిన నిందితుడిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారి కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చట్టాలను సవరించి రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అబేద్‌అలీ, డాక్టర్‌పవన్‌మహాత్మా, డాక్టర్‌దినేష్, డాక్టర్ నేతన్, డాక్టర్ ప్రేమ్, డాక్టర్ చైతన్య, డాక్టర్ అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

- **ఘట్‌కేసర్:** వైద్యురాలిపై జరిగిన లైంగిక దాడి,ఆపై హత్యకు నిరసనగా శనివారం పోచారం మున్సిపాలిటీ నీలిమా దవాఖాన సీఈఓ సూర్యదేవర నీలిమా ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది ఉదయం ఓపీ సేవలను నిలిపివేసి దవాఖాన ఎదుట నిరసన వ్యక్తం చేసి నినాదాలు చేశారు.
- **ఉప్పల్:** కోల్‌కతాలో వైద్యురాలిపై జరిగిన లైంగిక దాడి,ఆపై హత్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం–ఈఎస్ఐ రాష్ట్ర అధ్యక్షుడు డాక్ట ర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సం

నాచారంలో ఈఎస్ఐ వైద్యుల నిరసన

నిరసన ప్రదర్శనలో పాల్గొన్న సీఎంఆర్ వైద్య కళాశాల డాక్టర్లు, సిబ్బంది

పోచారం మున్సిపాలిటీ నీలిమా దవాఖానలో ఓపీ సేవలు నిలిపివేసి నిరసన వ్యక్తం చేస్తున్న వైద్యులు

వైద్య విద్యార్థినిపై లైంగికదాడి,హత్య హేయం

కాప్రా, ఆగస్టు 17: కోల్‌కత్తాలో వైద్యవిద్యార్థినిపై లైంగికదాడి ఆపై హత్య చేయడం హేయమైన చర్య అని దీనిపై సమగ్ర విచారణ చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. డివిజన్‌లో జూడాల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొని వారికి సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో జూనియర్ డాక్టర్ల ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

ఘం గౌరవ అధ్యక్షులు డా.రమేష్, ఉపాధ్యక్షులు డా.వెంకట్‌రెడ్డి, ప్రతినిధులు డా.రవి, డా.విజయ్, సీనియర్ వైద్యులు డా.గీత,డా.వెంకటేష్‌బాబు, ఆర్ఎంఓ-2 డా.శ్వేత, సిస్టర్ విక్టోరియా తదితరులు పాల్గొన్నారు.

- **మేడ్చల్:**వైద్యురాలిపై జరిగిన లైంగిక దాడి, ఆపై హత్యకు నిరసనగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ వైద్య కళాశాల దవాఖాన వైద్యు లు, సిబ్బంది శనివారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. అత్యవసర సేవలు మినహా మిగితా అన్ని సేవలను నిలిపివేసి, నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సీఎంఆర్ వైద్య కళాశాల చైర్మన్ గోపాల్ రెడ్డి, డైరెక్టర్ ఆలీబేగ్, డీన్ రమణ, సూపరింటెండెంట్ మురళీమోహన్ రెడ్డి, పీఆర్‌వో దుర్గా ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.
- **శామీర్‌పేట:** మండలంలోని అలియాబాద్ పల్లె దవాఖాన వద్ద డాక్టర్ సంగీత ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో వైద్యులు మేరీ హెలీనా, సృజన, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల గైర్హాజర్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం

కాప్రా జిల్లా పరిషత్ పాఠశాల తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- తల్లిదండ్రుల సమావేశానికి లక్ష్మారెడ్డి హాజరు
- జడ్పీ హైస్కూల్ సమస్యలు పరిష్కరిస్తానని హామీ

కాప్రా, ఆగస్టు 17: కాప్రా జడ్పీ హైస్కూల్ సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో డ్రైనేజీ సమస్య, స్కావెంజర్ సమస్యలను పరిష్కరిస్తానని, ఇంకా ఏ సమస్యలున్నా పరిష్కరించేందుకు చర్యలు చేపడ్తానని అన్నారు. అలాగే పాఠశాలకు చెందిన పేద విద్యార్థులు ఎంబీబీఎస్‌లో అడ్మిషన్ పొందినట్లయితే వారికి ఫీజులు చెల్లిండం, అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తానన్నారు. అంతకు ముందు పాఠశాల ఉపాధ్యాయుల హాజరుపట్టికను ఆయన తనిఖీ చేసి, పాఠశాలకు హాజరుకాని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, ఆహారం మరింత నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్, బాపు రాజగోపాలం, బాబీయా నాయక్, శ్రీనివాస్ చారి, బీఆర్ఎస్ నాయకులు ఎన్.మహేష్, ఇంద్రయ్య, కొప్పులకుమార్, సాయిరాం, కృష్ణగౌడ్, భాస్కర్‌గౌడ్, నవీన్ గౌడ్, సరోజ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా సరసం మోహన్‌రెడ్డి

మోహన్‌రెడ్డికి నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే వామకూర మల్లారెడ్డి

శామీర్‌పేట, ఆగస్టు 17 : బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనుక్షణం పనిచేయాలని ఎమ్మెల్యే వామకూర మల్లారెడ్డి సూచించారు. మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా మజీద్‌పూర్ మాజీ సర్పంచ్ సరసం మోహన్‌రెడ్డిని నియమిస్తూ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంభిపూర్ రాజు ఆమోదంతో ఎమ్మెల్యే మల్లారెడ్డి నియమిస్తూ శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనుక్షణం కృషి చేయాలన్నారు. ప్రజాక్షేత్రంలోనే ఉంటు ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ అధినేత ఆదేశాల మేరకు పని చేయాలన్నారు. రైతులకు, ప్రజలకు వెన్నుదన్నుగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని ధీమా ఇవ్వాలన్నారు. తమపై నమ్మకంతో పార్టీ అధ్యక్షుడిగా నియమించినందుకు పార్టీ పెద్దలకు, ఎమ్మెల్యే మల్లారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రామిడి మధుకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఐలయ్య యాదవ్, డైరెక్టర్ భూమిరెడ్డి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు బి.నర్సింహారెడ్డి, నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, భాస్కర్, కుమార్, చాంద్‌పాషా, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరభద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

స్వామివారిని దర్శించుకుంటున్న ఎంపీ ఈటల తదితరులు

శామీర్‌పేట, ఆగస్టు 17 : శ్రీ వీరభద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం శనివారం కన్నుల పండుగగా జరిగింది. శామీర్‌పేట గ్రామంలోని ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా శనివారం విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని నిర్వహించారు. ప్రధానార్చకుడు గడియారం మురళీధర శర్మ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శ్రీభవానీ రామలింగేశ్వర స్వామి(శివాలయం)లో గణపతి పూజ, స్థాపితదేవత హవనము, మూలమంత్ర హవనము, యంత్ర ప్రతిష్ఠ, మూర్తుల విగ్రహ, ప్రాణ ప్రతిష్ఠాపన, అలంకారం, పూర్ణాహుతి పూజా కార్యక్రమాలను వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డిలతో పాటు ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించగా జడల రమేశ్ బృందంచే భక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నాగారంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 17: అంగన్‌వాడీల సేవలను పేదలుఎ సద్వినియోగం చేసుకోవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి సూచించారు. నాగారం, రాంపల్లిలో నూతనంగా నిర్మించిన అంగన్‌వా డీ కేంద్రాలను శనివారం చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కమిషనర్ రాజేందర్‌కుమార్,కౌన్సిలర్లు సరిత, నాగేష్ గౌడ్,కళావతి,శ్రీనివాస్, కోఅప్షన్ సభ్యులు అశోక్ గౌడ్, ఆదం షఫీ, డీఈ రఘు, ఏఈ నరేష్, మేనేజర్ చంద్రశేఖర్, అధికారులు రాంరెడ్డి, ప్రశాంత్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలి

దుండిగల్,ఆగస్టు 17 : వీధి కుక్కల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కే.సత్యనారాయణరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని గాగిల్లపూర్‌లో శనివారం బ్లూ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో కలిసి మున్సిపల్ సిబ్బంది 12 వీధికుక్కలను పట్టుకున్నారు. అనంతరం వాటిని స్టెరిలైజేషన్ కేంద్రానికి పంపించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ వీధి కుక్కల నివారణ చర్యలలో భాగంగా బ్లూ క్రాస్ సొసైటీ వారితో మున్సిపాలిటీ ఒప్పందం చేసుకుందని, వారు వీధి కుక్కలను తీసుకెళ్లి పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేసి, యాంటి రేబీస్ టీకా వేసి వదిలిపెట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో బ్లూ క్రాస్ సొసైటీ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కళాశాలల్లో అక్రమ డొనేషన్లపై విచారణ జరపాలి

మేడ్చల్, ఆగస్టు 17: ఇంజినీరింగ్ కళాశాలలు నిర్వహిస్తున్న అక్రమ డోనేషన్ల దండాపై విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ రాథోడ్ డిమాండ్ చేశారు. విద్యార్థులు ఒక్కొక్కరి నుంచి రూ.14 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు అక్రమంగా డొనేషన్ల పేరుతో ఎలాంటి రశీదు ఇవ్వకుండా కళాశాలల యాజమాన్యాలు తీసుకున్నాయని ఆరోపించారు. బీ కేటగిరి సీట్ల నోటిఫికేషన్ రాక ముందే విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేశారన్నారు. మూడో ఫేజ్ కౌన్సెలింగ్ ముగిసినా సీట్లు కేటాయించకపోవడంతో వారు యాజమాన్యాలను నిలదీయడంతో సీట్లు ఇవ్వమని చేతులెత్తేశారన్నారు. పైగా ఈ విషయాన్ని ఎవరికి చెప్పొద్దంటూ సీట్లు లేవని, మీ డబ్బులు తీసుకెళ్లాలని చెపుతున్నారన్నారు. డొనేషన్ చెల్లించాం, సీటు ఖాయమని భావిస్తున్న తరుణంలో యాజమాన్యాల సమాధానంతో తల్లిదండ్రులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఒక్కసారిగా షాక్ గురయ్యారని తెలిపారు. తక్షణమే ఈ విషయమై ప్రభుత్వం విచారణ జరిపి, విద్యార్థులను మోసం చేస్తూ యాజమాన్యాలపై చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉన్నత విద్యా మండలి కూడా ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు.

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

కొండాపూర్, ఆగస్టు 17 : వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా శనివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో పలువురు కళాకారులు కూచిపూడి నృత్య ప్రదర్శనలతో సందర్శకులను ఆకట్టుకున్నారు. కూచిపూడి నృత్యకారిణి పావని శ్రీలత శిష్యబృందం ఆనందనర్తన,మీనాక్షి పంచ రత్న, ఆలకయే అంశాలను ప్రదర్శించగా, మహంకాళి సూర్యనారాయణశర్మ శిష్య బృందం వాతపి గణపతి, భామాకలాపం, ఒక పరికొకపరి, మాధవ కేశ వ,మహిషాసుర మర్ధిని, గోవిందా గోవిందా, కృష్ణం కలయసఖి, మానస సంచారధారి, శివస్తుతి అంశాలపై నర్తించి ఆకట్టుకున్నారు.

నృత్య ప్రదర్శనలిస్తున్న కళాకారులు

అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తులు అరెస్టు

పోలీసుల అదుపులో ఉన్న అక్రమ మద్యం విక్రేతలు, పట్టుబడిన మద్యం

మల్కాజిగిరి, ఆగస్టు 17: అక్రమంగా మద్యం అమ్ముతున్న ఇద్దరిని అరెస్టు చేసిన సంఘటన మల్కాజిగిరి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ కథనం ప్రకారం.. శుక్రవారం విశ్వసనీయ సమాచారంతో సఫిల్‌గూడ రైల్వే స్టేషన్ దగ్గర అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తమదైనశైలిలో ప్రశ్నిస్తే అక్రమంగా మద్యం సీసాలు ఉన్నట్లు తెలిపాడు.ముషీరాబాద్ నల్లకుంట సంజయ్‌నగర్‌కు చెందిన సడిమెల హరికృష్ణ, ప్రభుత్వ ఉద్యోగి. ఇతని వద్ద నుంచి కర్ణాటక రాష్ట్రానికి చెందిన 10మద్యం సీసాలను రఘునాధ్‌రెడ్డి నుంచి కొన్నానని తెలిపాడు. ఇతను ఇచ్చిన సమాచారంతో ఈసీఐఎల్‌కు శ్రీయుగ ఎన్‌క్లేవ్ సాకెంట్‌కు చెందిన కందాడి రఘునాధ్‌రెడ్డి ప్రభుత్వ ఉద్యోగి. ఇతని ఇంట్లో సోదాలుచేయగా విదేశీ మద్యంతో పాటు గోవా నుంచి 90 మద్యం సీసాలు తీసుకువచ్చి అమ్ముతున్నట్లు గుర్తించారు. తరచూ అవసరం ఉన్న వారికి అమ్ముతున్నట్లు తెలిపాడు. కేసు నమోదు చేసుకుని మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని ఇద్దరిని అదుపులోకి తీసుకుని నోటీసులు ఇచ్చామని ఇన్‌స్పక్టర్ తెలిపారు.

పండ్ల దుకాణంలోకి దూసుకెళ్లిన కారు

జవహర్‌నగర్, ఆగస్టు 17: అతి వేగంగా దూసుకొచ్చిన కారు పండ్ల దుకాణంలోకి చొచ్చుకెళ్లింది. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి దమ్మాయిగూడలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు కథనం ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ సంతోష్‌నగర్‌లో నివాసముండే సురేష్ మద్యం మత్తులో శుక్రవారం రాత్రి అతని మిత్రుడుతో కలిసి దమ్మాయిగూడ వైపు కారులో వెళ్ళాడు. అతి వేగంగా, నిర్లక్షంగా కారు నడపడంతో రోడ్డు పక్కనే ఉన్న పండ్ల దుకాణంలోకి కారు దూసుకెళ్లింది. ఇరువురికి గాయాలయ్యాయి. తమకు ఆస్తినష్టం జరిగిందని పండ్ల వ్యాపారులు జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వ్యాపారులను బెదిరిస్తున్న వ్యక్తిపై కేసు

మేడ్చల్, ఆగస్టు 17:ఇటుక బట్టీల వ్యాపారం చేసుకుంటున్న గిరిజనులను బెదిరిస్తూ డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్న గిరిజన నాయకుడిపై మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. లంబాడ సంక్షేమ వ్యవస్థాపక అధ్యక్షుడు ధన్‌రాజ్ నాయక్‌పై పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం...మేడ్చల్ మండలం సైదోనిగడ్డ తండా పంచాయతీకి చెందిన కిషన్‌తో పాటు పలువురు ఇటుక బట్టీల వ్యాపారం నిర్వహిస్తున్నారు. విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడైన అదే తండాకు చెందిన ధన్‌రాజ్ నాయక్ ప్రతి నెలా అధికారులకు మామూళ్లు ఇవ్వాల్సి ఉంటుందని, లేకపోతే వ్యాపారం చేయనివ్వమని బెదిరిస్తున్నాడు. ఈ ఏడాది ఫిబ్రవరిలో అతడి బెదిరింపుల తలొగ్గి, రూ.2 లక్షలు ఇచ్చారు. మళ్లీ జూలైలో రూ.3 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేయగా రూ.2.90 లక్షలు నగదుగా ఇచ్చి, రూ.10 వేలు అతడి ఫోన్ పేకు పంపారు. అతడి బెదిరింపులకు విసిగిపోయిన కిషన్ నాయక్ ప్రభుత్వ అధికారుల పేరుతో డబ్బులు వసూలు చేస్తూ చంపుతానని తమను బెదిరిస్తున్న ధనరాజ్ నాయక్‌పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు ధన్‌రాజ్‌నాయక్‌పై పలు సెక్షన్‌ల కింద కేసు నమోదు చేశారు.

కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా తుంకి రమేశ్

శామీర్‌పేట, ఆగస్టు 17 : కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా మజీద్‌పూర్ గ్రామానికి చెందిన తుంకి రమేశ్, ఉపాధ్యక్షులుగా మాజీ ఎంపీటీసీ అశోక్‌రెడ్డి, సీహెచ్ నర్సింగ్‌రావులను నియమిస్తూ శనివారం నియామక పత్రాన్ని ఎంపీ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, పార్టీ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా తమపై నమ్మకంతో పార్టీ మండల కార్యవర్గంలో చోటు కల్పించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వైఎస్.గౌడ్, మాజీ సర్పంచ్ ఎల్ల మల్లేశ్‌ముదిరాజ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భిక్షపతి, బీసీ సెల్ అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, మహిళా అధ్యక్షురాలు నర్మద, నాయకులు స్వామి, సంతోష్, నర్సింగ్‌రావు, లక్ష్మయ్య, వెంకటేశ్, లక్ష్మణ్, పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

కీసర, ఆగస్టు 17: కీసరకు చెందిన బోయిన సత్తయ్య ఇటీవల మరణించారు. మాజీ ఎంపీటీసీ బెలిదే రమేశ్‌గుప్త వారి కుటుంబాన్ని శనివారం పరామర్శించి ఆ కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందించారు.

విద్యార్థులకు షూలు,బెల్టులు వితరణ

**పీర్జా